ఉత్తమ ఎన్నికల అధికారిగా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ నుండి విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అవార్డు స్వీకరించారు.

సీనియర్ మెన్ కేటగిరీ లో గగన్ సాగర్ దొర కు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 18 నుంచి 21 వరకు జరిగిన తైక్వాండో జాతీయ స్థాయి పోటీలలో విజయనగరం కి చెందిన క్రీడాకారులు ఎం గగన్ సాగర్ దొర సీనియర్ మెన్ 87 కేటగిరీ లో గోల్డ్ మెడల్ గెలుపొందారు. జి గౌతమ్ జూనియర్ మెన్ 78 కేటగిరీ లో సిల్వర్ మెడల్ గెలుపొందారు .1స్ట్ ప్లేస్ ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు వీరిని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు గురాన అయ్యలు, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సి హెచ్ వేణు గోపాల్ రావు అభినందనలు తెలియజేశారు.

సత్య కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును వినియోగించుకోవాలని, రాజ్యాంగ ప్రవేసికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క హక్కులు గురించి తెలుసుకోవాలని, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ మన అందరం ఓటు హక్కు ను వినియోగించుకొని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని తద్వారా మన దేశం అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. కార్యక్రమం లో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, ఎం ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎన్ ఆఫీసర్ బి సూరపు నాయుడు, అధ్యాపక అధ్యపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రసవత్తరంగ కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల థామస్ పేట ఫుట్‌బాల్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల స్థాయి కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎంపీడీఓ రామారావు, ఎంఇఓ సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

29న విజయవాడలో జరిగే యంగ్ ఇండియా సదస్సును విజయవంతం చేయండి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 29వ తేదీన విజయవాడలో జరగబోయే యంగ్ ఇండియా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ వద్ద ఏఐవైఎఫ్ గోడపత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధానాలను యువతకు వివరించి యువతను చైతన్యం చేసి, కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రకభుత్వానికి వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్ధమై మన హక్కులను కాపాడుకోవడం కోసం యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డి గణేష్, సిహెచ్ శంకర్రావు ఎం వాసు. ఎస్ వాసుదేవరావు పాల్గొన్నారు.

నాగరాజు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనందరావు డిమాండ్

విశాలాంధ్ర-రామభద్రపురం: సాలూరు గ్రామానికి చెందిన భూకబ్జాదారుడు విశ్రాంతి ఉద్యోగి తొంపల నాగరాజు పై తక్షణమే క్రిమినల్ చర్యలు చేపట్టి అరెస్టు చేయాలని జిల్లా సిపిఐ సహాయకార్యదర్శి అలమండ ఆనందరావు డిమాండ్ చేశారు. గురువారం గ్రామమునకు సమీపంలో 537 సర్వేనెంబర్ లో ఉన్న భూ సమస్యపై తాసిల్దార్ సులోచన రాణి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొట్టక్కి గ్రామానికి చెందిన నిరుపేదలైన 60 మందిదళితులకు ఏకరం చొప్పున భూమి ఇవ్వడం జరిగిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు రైతుల వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలే ఉన్నాయి తప్ప భూమి నాగరాజు చేతిలో ఉందని అన్నారు. నాగరాజుకు రెవెన అధికారులు కొమ్ము కాసి ఆయనకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. తాసిల్దార్ లు ఎంతోమంది వస్తూ పోతున్నారే తప్ప రైతులకు మాత్రం పూర్తిగా న్యాయం చేయడంలో విఫలమవుతున్నారు. మొన్న ప్రభుత్వము జరిపిన రి సర్వేలో భాగంగా ఎవరు భూములను వారికి హద్దులు గుర్తించి రెవిన్యూ వారుఅప్ప చెప్పినప్పటికీ రైతులు సాగు చేస్తున్న భూమిపైకి నాగరాజు మరియు అతనికి చెందిన కొంతమంది మనుషులు వచ్చి రైతుల ను భయభ్రాంతులకు గురిచేసి వ్యవసాయమని పాడు చేస్తున్నారని అన్నారు. నాగరాజు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. రైతులు కాయ కష్టం చేసి వ్యవసాయం సాగు చేయాలని చూస్తే నాగరాజు చేయనివ్వడం లేదని అన్నారు. అలాంటి నాగరాజుపై రెవెన్యూ వారు పోలీసులు కలుగజేసుకొని ల్యాండ్ గ్రేబింగ్ చట్టం కింద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అలాగే గతంలో నాగరాజుకు కొంత జీ రాటీ భూమి అక్కడ ఉండేదని ఆ భూమి అమ్మేసిన తర్వాత కూడా ఆ ప్రాంతం మనకు వచ్చి అక్కడ ఉన్న కొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రైవేటు వ్యక్తులతో చేతులు కలిపి రౌడీయిజం చేసి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఆయనని అక్కడ నుంచి తరిమికొట్టాలని రైతుల కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో అలమండ మారేసు,, పైడియ, గవరయ్య, ఆది, చిన్నమ్మ, రాములమ్మ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సీతం లో డాక్టర్ రెడ్డీస్ ప్రాంగణ నియామకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ సంస్థ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ ప్రాంగణ నియామకాలలో విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు . వీరికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు అందులో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు ఈ రెండు ప్రక్రియలో ఎంపికైన వారిని ఎస్.ఎమ్.టి గా నియమించుకున్నారు. ఈ ప్రాంగణ నియామకాలకు సుమారు 500 మంది హాజరవ్వగా అందులో 120మంది ని ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియకు రెడ్డి సంస్థకు చెందిన లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అధిపతి డి.లక్ష్మి దీపక్ మరియు ఎల్ & డి మేనేజర్ లక్ష్మి దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగాసీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ చాలా మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఈ సంవత్సంరంలో ఇది మూడవసారి ప్రాంగణ నియామకాలు జరిగాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని సీతం కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్స్ & చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మరియు ఎన్.సి.సి. విభాగం పర్యవేక్షణలో జరిగాయి.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

సీనియర్ ఓటర్లును సత్కారించిన తహాశీల్దార్

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తహాశీల్దార్ జి. హేమంత్‌కుమార్ ఘనంగా నిర్వహించారు. ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించడమే కాకుండా కార్యాలయంలో సీనియర్ ఓటర్లుగా ఉన్న ఇద్దరు విఆర్ఎలను దుశ్శాలువతో సత్కరించారు. అలాగే ఓటర్ల నమోదులో ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికేట్‌లను ప్రధానం చేసారు. ఈసందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఇది బాధ్యతగా చేపట్టాలని సూచించారు. ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్థంబం అన్నారు. ప్రతీ ఒక్క అర్హులకు ఓటు హక్కు కల్పించేందుకు మావంతు శాయశక్తులా ప్రయత్నిం చామన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రాదాన్యత, విలువను తెలియజేస్తూ అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఓటర్లును చైతన్య పరిచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటికీ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నిబందనల మేరకుఓటు హక్కును కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిటి సునీత, సర్వేడిటి శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక బలోపేతానికి కృషి

జెవివి రాష్ట్ర కార్యదర్శి సుజాత

విశాలాంధ్ర-విజయనగరం: జనవిజ్ఞాన వేదికను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా జిల్లా కమిటీ కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎల్.సుజాత పిలుపునిచ్చారు. పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో గురువారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక శాస్త్రీయ పరంగా ఎన్నో ఉద్యమాలు చేసి విజయం సాధించినప్పటికీ క్షేత్రస్థాయిలో జనవిజ్ఞాన వేదికను బలోపేతం చేసి, ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో జనవిజ్ఞాన వేదిక కమిటీని బలోపేతం చేయడంతో పాటు పాఠశాలలు, కళాశాల స్థాయిలో భారత రాజ్యాంగం దాని ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా జిల్లా కమిటీ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజి, జాతీయ విద్యా విభాగం కన్వీనర్ డాక్టర్ ఏవి రాజశేఖర్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ గంద్రేటి శ్రీను, రాష్ట్ర నాయకులు యోహాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముఖరరావు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు జనార్ధన రావు, సూర్యనారాయణ, సీరాపు శ్రీను పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై పెన్షనర్ల నిరసన

విశాలాంధ్ర-భోగాపురం: పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కారిం చాలని కోరుతూ పెన్షనర్లు తాసిల్దార్ బంగార్రాజుకు గురు వారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు నిరసన తెలుపుతూ 11వ పిఆర్సి లో 2022 సంవత్సరం నుండి తగ్గించిన అడిషనల్ క్వాంటం తిరిగి యధావిధిగా అంతగా ముందు ఉన్నట్లు 70 సంవత్సరాలు నిండిన వారికి పది శాతం 70 సంవత్సరాల నిండని వారికి 15 శాతం పునరుద్ధాల్సిందిగా కోరారు. పెండింగ్ లో ఉన్న డిఆర్ బకాయిలను వెంటనే విడుదల చేయాల, 11 పిఆర్సి అరియర్స్ వెంటనే చెల్లించాలని, హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన హాస్పిటల్ వైద్యం అందించాలని కోరారు. మెడికల్ రీయంబర్స్మెంట్ రెండు లక్షలు పెంచాలని అన్నారు. ఈ డిమాండ్లు అన్ని పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల అధ్యక్షుడు వరుపులు భాస్కరరావు, సెక్రటరీ పీహెచ్ బ్రహ్మారావు, ట్రెజరర్ జె.మాధవరావు, రాష్ట్ర పెన్షనర్ల వైస్ ప్రెసిడెంట్ వి.వి రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గణేష్ పాల్గొన్నారు.

నింగికెగసిన స్ఫూర్తి

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ఓటుహక్కు వినియోగించడం మన బాధ్యత జెసి మయూర్ అశోక్

ఉత్తమ అధికారులకు అవార్డులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జాతీయ ఓటర్ల దినోత్సవ స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు పట్టణంలో గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ర్యాలీలు, నినాదాలతో పుర వీధులు మారుమ్రోగాయి. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ముఖ్య అతిథిగా హాజరై, అయోధ్యా మైదానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదాన్ని మానవ హారంతో ప్రదర్శించారు. విద్యార్థులు విన్యాసాలు చేశారు. బెలూన్లు ఎగురవేసి స్ఫూర్తిని చాటారు. మైదానం చుట్టూ విద్యార్థులు జాతీయ పతాకాలతో మానవహారం నిర్వహించారు. పులివేషాలు, కోలాటం, విచిత్ర వేషాలు, డప్పుల చప్పుడుతో మైదానం హోరెత్తిపోయింది. అక్కడినుంచి భారీ ప్రదర్శన నిర్వహిస్తూ గురజాడ కళాక్షేత్రానికి చేరుకున్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడం మన బాధ్యతఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యత అని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. గురజాడ కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య మనుగడకు, దేశాభివృద్ధికి ఓటు మూలస్థంభం లాంటిదని పేర్కొన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించేందుకు 2011 నుంచి ప్రతీఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతీఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా, దానిని శతశాతం వినియోగించుకొనే విధంగా ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా యువ ఓటర్లపై దృష్టి పెట్టామని, 18 ఏళ్లు నిండిన ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు వినియోగంపైనా, ప్రాధాన్యత పైనా, విలువ పైనా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికలలో శతశాతం ఓటుహక్కు వినియోగించుకొనే విధంగా ఓటర్లను చైతన్య పరుస్తామని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటికీ, అర్హత ఉన్నవారందరికీ నిబంధనల మేరకు ఓటుహక్కు కల్పిస్తామని జెసి తెలిపారు. ఈ సందర్భంగా స్వీప్ కార్యక్రమం కేలండర్‌ను ఆవిష్కరించారు. ప్రచార రథాన్ని ప్రారంభించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని, విజయనగరం కోట చుట్టూ మానవ హారాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిజ్ఞ చేయించారు. భారత ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి రాజీవ్ కుమార్ సందేశాన్ని వినిపించారు. సీనియర్ ఓటర్ మురళీలాల్ శర్మ, యువ ఓటర్ ఆదాడ మనోహర్, విభిన్న ప్రతిభావంతుడు డి.కొండబాబు,

ట్రాన్స్ జెండర్ డి.మీనాలను సన్మానించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రశంసనీయంగా పనిచేసిన ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలు, ఎన్నికల డిటిలు, సూపర్‌వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితర 59 మందికి ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పులివేషాలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాకారులను, ఆహుతులను జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు సుదర్శనదొర, నూకరాజు, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్, మెప్మా పిడి సుధాకరరావు, విజయనగరం తాశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, పలువురు జిల్లా అధికారులు, పిఇటిలు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ ఆసరా, నాల్గవ విడత సంబరాలు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: కురుపం నియోజకవర్గం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి గురువారం గుమ్మలక్ష్మీపురం స్థానిక టీఎస్ఆర్ కళ్యాణమండపం వద్ద వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలలో భాగంగా మొదటి గా పుష్పశ్రీవాణి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైయస్సార్ ఆసరా పథకం కింద 565 మహిళా సంఘాలకు చెందిన 6,317 మంది డ్వాక్రా మహిళలకు నాలుగో విడత వైయస్సార్ ఆసరా కింద 2కోట్ల 15లక్షల 23 వేల 8 వందల 81 రూపాయలు వైయస్సార్ సున్నా వడ్డీ మహిళా సంఘాలకు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ప్రతిపక్షాలు కట్టగట్టుకుని రానున్న ఎన్నికలలో జగన్ పై దండయాత్రకి వస్తున్నాయని, జనమే తన సైన్యం అని బలంగా నమ్ముతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒంటరి పోరుకు సన్నాదం అవుతున్నారని అండగా నిలిచి ఓటుతో ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి, ఎంపీడీవో సాల్మన్ రాజు, వెలుగు సంఘాల అధికారి ఆదయ్య, రజక సంఘం అధ్యక్షులు గోరిశెట్టి గిరిబాబు, ఎంపీపీ దీనమయ్య, జెడ్పిటిసి, ఎంపీటీసీ, డ్వాక్రా సంఘాలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర పార్టీ క్యాడర్ సమావేశం ను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన భీమిలి మండలంలో ఉత్తరాంధ్ర జిల్లాల 34 నియోజకవర్గాల పార్టీ క్యాడర్ తో సమావేశమై రానున్న సాధారణ ఎన్నికలకు శంఖారావం పూరించనున్న సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో పార్టీ క్యాడర్ అంతా కలిసి పాల్గొనబోతుందని అందులో భాగంగా మన పురపాలక సంఘం నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే జోగారావు పిలుపునిచ్చారు. పురపాలక సంఘం పరిధిలో గల 37 పోలింగ్ బూత్ల స్థాయిలో 20 మంది సభ్యులు చొప్పున బూత్ కమిటీలు ఏర్పాటు చేసి త్వరగా కమిటీలను అంద చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, పట్టణ జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి : పీఓ



విశాలాంధ్ర-సీతంపేట: అర్హత ఉన్న యువత ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఐటిడిఏ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్బం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువ ఓటర్ల చేతుల్లోనే ఉంటుందని, కావున ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. కుల, మత, లింగ బేధం లేకుండా అందరికీ సమానంగా రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందన్నారు. ఈ సందర్బంగా సీనియర్ సిటీజన్స్ కి, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్ ఓటర్లకు పీవో సన్మానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నర్సింహులు, ఎంపీడీవో గీతాంజలి, ఆర్ఐ, ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ టవర్లను వర్చువల్ గా ప్రారంభించిన సి.ఎం

మన్యం ప్రజలలో ఆనందోత్సాహాలు

అడవిలో అరచేతిలోకి ప్రపంచ సమాచారం

విశాలాంధ్ర-పార్వతీపురం/కురుపాం: కురుపాం నియోజకవర్గంలో జియ్యమ్మవలస మండలం పి టి మండ, కురుపాం మండలం గంగన్నదొర వలస గ్రామాల్లో నిర్మాణం పూర్తైన మొబైల్ టవర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో పిటి మొండి నుంచి జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ , ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ,డిఆర్డిఏ పిండి పి.కిరణ్ కుమార్ తోపాటు ఆయా గ్రామాల ప్రజలుపాల్గొనగా గంగందొర వలసనుంచి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి విష్ణు చరణ్ ,డిఆర్డిఏ ఏపిడి వై సత్యం నాయుడు , ఎంపీడీవో వి.అప్పారావు, సర్పంచ్ మన్మధరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ టవర్ల ఏర్పాటుతో డిజిటల్ విప్లవం వచ్చి గొప్ప మార్పుకు నాంది పలకనుందని అన్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ క్రింద రాష్ట్రంలో నిర్మించిన దాదాపు 4 వందల టవర్లను ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. రూ.3119 కోట్లతో 2900 టవర్లను నిర్మించుటకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సంవత్సర కాలంలో అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ మొబైల్ టవర్ల ఏర్పాటుతో జిల్లాలో నూతన శకం ప్రారంభం అవుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4జి కవరేజ్ వస్తుందన్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన 60 టవర్లకు అటవీ అనుమతులు మంజూరు చేశామని చెప్పారు. జిల్లాలో 196 టవర్లను ఏర్పాటు జరుగుతుందని, ఇందుకు రూ.2 వందల కోట్లు ఖర్చు జరుగుతుందన్నారు. తద్వారా దాదాపు 40 వేల మంది ప్రయోజ నం పొందుతున్నారన్నారు. పిటిమండ మొబైల్ వినియోగదారు ఆరిక చలపతి రావు మాట్లా డుతూ మేము అనుభవిస్తున్న కష్టాలను సకాలంలో సమాచారం అందిం చేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సైతం 1902 ఫోన్ కు కాల్ చేయగలిగామని, వారం రోజులలో సమస్య పరిష్కారం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు 108కి ఫోన్ చేస్తున్నామని, కొద్ది సమయంలో వచ్చి ఆసుపత్రిలో చేర్చుతుందని, మరి కొద్ది సేపటికి తల్లీబిడ్డల క్షేమ సమాచారం ఫోన్ లో తెలుస్తుందని వివరించారు . ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూడడ్ల శశికళ, జియ్యమ్మవలస. ఆయా మండలాల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకట బైరిపురంలో సాలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే టికెట్ అశావాహురాలు తేజోవతి పర్యటన



విశాలాంధ్ర-మక్కువ: మండలంలో వెంకట బైరపురం గ్రామంలో టీడీపీ నుండి ఎమ్మెల్యే టిక్కెట్ కై ఆశావా హురాలు తేజోవతి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి, గ్రామంలో ఉన్న సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. సాలూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా సుభీక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలుచ కార్యకర్తలతో పరిచయం చేసుకొన్నారు. తన అభ్యర్థత్వాన్ని తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలి. సాలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలవడం కొరకు మనమంతా సైనికులుగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో దాకేటి దేవకి పరమహంస మాజీ సర్పంచ్, పారి నాయుడు మాజీ నీటి సంఘం అధ్యక్షులు, శ్రీసాయిరాం మాజీ ఉప సర్పంచ్, గంటా రామారావు 6వ వార్డు మెంబర్, దుక్కా ఎల్లయ్య 5వ వార్డు మెంబర్, దాకేటి లక్ష్మినాయుడు కార్యకర్త, అల్లు కృష్ణమూర్తి కార్యకర్త మరియు గ్రామములో ఉన్న కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంకావాలి

నేరసమీక్షా సమావేశంలో జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్



విశాలాంధ్ర-పార్వతీపురం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని, అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున సందర్శనలుచేసి సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల సమాచారాన్ని సిద్ధంచేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పిలుపునిచ్చారు. మన్యం జిల్లా పోలీస్ అధికారులతో పోలీసుకార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నేరసమీక్షా సమావేశంను గురువారంనాడు నిర్వహించారు. నమోదైన, దర్యాప్తులోఉన్న నేరాల కేసులను సమీక్షించారు. సైబర్ నేరాలు మీద దృష్టి సారించి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, 1930 టోల్ ఫ్రీ నెంబరును ప్రచారం చేయాలన్నారు సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీఎన్నికలు త్వరలో జరగనున్నందున ప్రతీఒక్కరు జాగ్రత్తతో విధి నిర్వహణ చేయాలని, ఇప్పటినుండే ఎన్నికల కొరకు అధికార యంత్రాంగం సంసిద్ధం కావాలన్నారు. సమస్యాత్మక గ్రామాలు, అతి సమస్యాత్మక గ్రామాలను విరివిగా సందర్శించి నిఘా పెడుతూ ముందస్తు సమాచారం సేకరించాలన్నారు 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశాలు జారిచేశారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేసారు. పాలకొండ సర్కిల్ సిఐ ఎం.చంద్రమౌళి,ఎల్విన్ పేట సర్కిల్ సిఐ సత్య నారాయణలు అంగన్వాడి ధర్నాల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టినందుకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కురుపాం ఎస్ఐ ఎస్. షణ్ముఖరావు ,సీతానగరం ఎస్ఐ రాజేష్, సాలూరు టౌన్ పిసి జి.చంద్ర శేఖర్లు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో ప్రతిభ కనిబర్చినందుకు ప్రశంసా పత్రాలను అందజేసారు. సమీక్ష లో అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్, పార్వతీపురం ఏఎస్పీ సునీల్ షరోన్, దిశా డిఎస్పీ ఎస్.ఆర్.హర్షిత, పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ జి.వి. కృష్ణారావు , ఎస్సి &ఎస్టి సెల్ డిఎస్పి జి .మురళీధర్,ట్రైనీ డిఎస్పీ అజీజ్ ,ఏఆర్ డిఎస్పీ శేషాద్రి, ఎస్బీ సిఐ సిఎచ్.లక్ష్మణ రావు, డి.సి.ఆర్.బి. సిఐ వాసునాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతానగరం ఎస్ఐ రాజేష్ కు ఎస్పీ ప్రశంసలు



విశాలాంధ్ర-సీతానగరం: గురువారం జరిగిన జిల్లా నేర సమీక్షాసమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా గురువారం స్థానిక ఎస్ఐ ఎం రాజేష్ ప్రశంసాపత్రం పొందారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో ప్రతిభ కనబర్చినందుకు ఆయనకు ప్రశంసా పత్రాన్నిఅందజేసారు. ఆయనను స్థానిక పోలీస్ సిబ్బంది,మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు అయనకు అభినందనలు తెలిపారు.

ఓటుహక్కు సామాన్యుని ఆయుధం

ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జేసీ గోవిందరావు

విశాలాంధ్ర,పార్వతీపురం: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు సామాన్యుని ఆయుధ మని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సును, పలు కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్ గోవిందరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ఓటు హక్కు గురించి ప్రతీ ఒక్కరికి అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకోవడం ప్రతీ భారతీయుని హక్కని పేర్కొన్నారు. మంచి సుపరిపాలన అందించే నాయకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవడానికి ఓటు ఒక ఆయుధమని తెలిపారు. అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ ప్రజలచేత,ప్రజల కొరకు,ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యమని చెప్పారనివివరించారు. 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషన్‌కు ఎన్నికల పర్యవేక్షణ, దిశ, నియంత్రణ అధికారాలు ఉంటాయని తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రజలే పాలకులని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవ ఆవశ్యకత గురించి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు, ఆర్డీఓ హేమలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డివిఈఓ మంజులవీణ, గ్రామీణ నీటి సరఫరా విభాగం జిల్లాఅధికారి ప్రభాకర రావు,జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ మంచుపల్లి శ్రీరాములు తదితరులు వివరించారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్బంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చిత్రాలేఖనం పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థినీ విద్యార్థినులకు జాయింట్ కలెక్టర్ , ఇతర జిల్లా అధికారులు బహుమతి ప్రధానం చేశారు. దీంతోపాటు పార్వతీపురం జిల్లా కేంద్రంలో సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తహాశీల్దార్లు ఎస్.శివన్నారాయణ, ఎన్వీ రమణ , రెవెన్యు సిబ్బంది,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐ, ఎస్ ఐ లకు ఎస్పీ పాటిల్ ప్రశంశలు...

విశాలాంధ్ర-కురుపాం: నేర పరిశోధన , కేసులు సకాలంలో పరిష్కారం చేయడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎల్విన్పేట సిఐ సత్యనారాయణ, కురుపాం ఎస్ ఐ షణ్ముఖ రావు లను మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రశంసించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన క్రైం మీటింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మరింత బాధ్యత యుతంగా పని చేయాలని సూచించారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది , పలువురు స్థానికులు ఇరువురు ను అభినందించారు.

పోగొట్టుకున్న 139 మొబైల్స్ ను బాధితులకు అందజేత

విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 139 మొబైల్స్ను ట్రేస్ చేసి, వాటిని జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు డిఎస్పీ కార్యాలయంలో బాధితులకు అందజేసారు. ఈ సందర్భంగా విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ - సైబరు సెల్ పోలీసులకు వచ్చిన ఫిర్యాదులఆధారంగా పోయిన మొబైల్స్ను ట్రేస్ చేసేందుకు సైబరు సెల్ పోలీసులు, సిబ్బంది నిరంతరం చర్యలు చేపడుతున్నారన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల గురించి ఫిర్యాదు చేసిన కొద్ది రోజుల్లోనేసైబర్ సెల్ పోలీసులు పోగొట్టుకున్న 139 మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసారన్నారు. ఈ ట్రేస్ చేసిన మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ ఎం. దీపిక, ఐపిఎస్., ఆదేశాలతో బాధితులకు జనవరి 25న విజయనగరం డిఎస్పీ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు పోయిన మొబైల్స్ గురించిన ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లా పోలీసుశాఖగతంలో ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్ లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా ఫిర్యాదులను నేరుగా స్వీకరించి, వాటిని ట్రేస్ చేసి, బాధితులకు అందజేస్తున్నామని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్స్ ను చాలా తక్కువ వ్యవధిలోనే తిరిగి తమకు అప్పగించిన జిల్లా ఎస్పీ , సైబర్ సెల్ పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపి, పోలీసులు స్పందించిన తీరు పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ ఎస్ఐలు ప్రశాంత కుమార్, నజీమా బేగం, సైబర్ సెల్ కానిస్టేబుళ్ళు వాసుదేవ్, శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నమో నవమతదాత సమ్మేళన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నెల్లిమర్ల మిమ్స్లో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నమో నవమతదాత సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శిఉప్పలపాటి రాజేష్ వర్మ, నెల్లిమర్ల కన్వీనర్ బూర్లే శ్రీధర్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పిల్ల నవీన్, సీనియర్ నాయకులు రామకృష్ణ రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

26,27,28 తేదీలలో బల్లంకిలో వైభవంగా

శ్రీ మరిడిమాంబ 85వ తీర్ధమహోత్సవం

రెండు రోజుల పాటు డాన్స్ బేబీ డాన్స్, పౌరాణిక నాటకాలు

3వ రోజు ఎడ్ల బండ్ల పరుగు పోటీలు



విశాలాంధ్ర -వేపాడ: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తీర్ధ మహోత్సవాలలో మండలంలోని బల్లంకి గ్రామ ఇలవేల్పుగా పూజలందుకుంటున్న శ్రీమరిడి మాంబ అమ్మవారి తీర్ధ మహోత్సవానికి ప్రత్యేక చరిత్ర ఉంది.ఈ తీర్ధమహోత్సవాన్ని సుమారు 85ఏళ్లుగా జరుపుతుండగా ప్రతి ఏడాది అమ్మవారిని దర్శించుకునేందుకు మూడు రోజుల పాటు సుమారు 50వేల మంది వరకు హాజరవుతుంటారు. అందుకోసం భక్తుల సౌకర్యార్ధం ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు నడపడం, వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించడమే కాకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లంపూడి పోలీసుల ఆద్వర్యంలో ప్రత్యేక పికెట్ కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నసంగతి అందరికీ తెలిసిందే.కాగా ఈ ఏడాది ఈనెల 26శుక్రవారం నాడు మొదటి రోజు తీర్ధ మహోత్సవం వైభవంగా జరుగనుంది.ఉదయం 6గంటల నుంచే భక్తులు వేలాదిగా తరలివచ్చి గుడిజనం వద్ద బారులు తీరి అమ్మవారిని దర్శించుకుంటారు.అలాగే భారీ స్థాయిలో బండిప్రభ ఏర్పాటు గ్రామానికీ చెందిన భక్తుల సారధ్యంలో బండ్ల వేషాలు, జైంట్ వీల్స్, రంగుల రాట్నం, బ్రేక్ డాన్స్, నేల దాన్సులు, బ్యాండు మేళాలు, దప్పు వాయిద్యాలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. అలాగే సాయంత్రం 4గంటల నుంచి విశాఖ నాయుడు ఈవెంట్స్, పల్సర్ బైక్ ఝాన్సీ రమేష్ ట్రూప్, రాత్రి 9గంటల నుంచి విఎన్ ఈవెంట్స్ ఆద్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ నృత్యాలు, అలాగే రాత్రి11గంటలకు రామాంజనేయ, గయోపాఖ్యానం యుద్ధ షీన్లు ప్రదర్శిస్తారు.అలాగే 2వ రోజు 27న భరత్ ఈవెంట్స్, ఎంకే ఈవెంట్స్ ఆద్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ నృత్యాలు కదు రమ్యంగా జరుగుతాయి.3వ రోజు ఆదివారం నాడు మధ్యాహ్నం 3గంటల నుంచి ఎడ్ల బండ్ల పరుగు పోటీలు జరుగుతాయి. బల్లంకి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలందరూ ఉత్సాహంగా ఈ తీర్ధ మహోత్సవంను వైభవంగా జరుపుకుంటారు.గ్రామ సర్పంచ్ బల్లంకి వరలక్ష్మి, ఉప సర్పంచ్ పల్లి ధనుంజయ్,గ్రామంలోని 10మంది వార్డు సభ్యుల ఆద్వర్యంలో ఈ తీర్ధ మహోత్సవం వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆరోగ్య సురక్ష శిబిరంలో 200 మందికి చికిత్స

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి అగురువీధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని చైర్ పర్సన్ బంగారు సరోజిని ప్రారంభించారు. శిబిరంలో అవసరమైన రోగులకు బిపి, షుగర్ ఇతర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఎ విశ్వనాథరాజు డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పి ఆర్ సిలో 01-01-2022 నుంచి తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డిఆర్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. 11వ పిఆర్ సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని చెప్పారు. మెడికల్ రీఇంబర్స్ మెంట్ పరిధి రూ.2లక్షలు నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. డీటీ శైలజకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు సోమరాజు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

యువతచే ఆశయ సంస్థ పతిజ్ఞ



విశాలాంధ్ర-చీపురుపల్లి: జి.వి.ఆర్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో జాతీయ ఓటర్లు దినోత్సవం పురస్కరించుకుని ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యువతకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం యువతచే ప్రతిజ్ఞ చేసారు. భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము' అని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి హేమంత్, నవీన్.సాయి.ఆశయ సంస్థ సభ్యులు యువత పాల్గొన్నారు.

సీతంలో జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానికగాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మరియు ఎన్.సి. సి క్యాడెట్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులను తెలుసుకుని ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ మనమందరం ఓటుహక్కును వినియోగించుకొని సమర్థులైన నాయకులను ఎన్నుకోవాలని తద్వారా దేశం అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.డి.వి.ఎ.నాయుడు, ఎన్సిసి అధికారులు లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, పిడి మహేష్, అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచుకి తెలియకుండా పంచాయతీ కార్యాలయంలో సమావేశమా..!

- మా హక్కులు కాలరాస్తే సహించేదిలేదు
- మండల సర్వసభ్య సమావేశంలో సచివాలయ కార్యదర్శిపై ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి ఫిర్యాదు
- ఇకపై చర్యలకు సిఫార్సు చేస్తామని ఎంపీపీ, వైస్ ఎంపీపీ హెచ్చరిక

విశాలాంధ్ర, శృంగవరపు కోట : సర్పంచుకు తెలియకుండా పంచాయతీ కార్యాలయంలో వాలంటీర్లు, గృహ సారథులతో ఉప సర్పంచ్ సమావేశం ఎలా ఏర్పాటు చేశారని, దీనికి సచివాలయ కార్యదర్శి ఎలా అనుమతి ఇచ్చారని మండల సర్వసభ్య సమావేశంలో ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషికుమారి ఆవేదన వ్యక్తంచేశారు. నేను చదువుకున్న ఎస్టీ మహిళను. సర్పంచ్ హక్కులకు పదే పదే భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.కోట సర్పంచ్ కి ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు మద్దతు తెలుపుతూ.. ఇలా సమావేశం నిర్వహించేందుకు అనుమతించిన సచివాలయం 3 కార్యదర్శిని నిలదీశారు. ఎవరైనా స్థానిక సర్పంచుకు తెలియకుండా మీ పంచాయతీ కార్యాలయాల్లో సమావేశాలు వంటివి ఏర్పాటు చేస్తే చర్యలకు సిఫార్సు చేస్తామని సచివాలయ కార్యదర్సులను ఎంపీడీవో శేషుబాబు, ఈఓపీఆర్డీ లక్ష్మీ హెచ్చరించారు. ఉప సర్పంచ్ అడిగారు కదా అని అనుమతించినట్టు సచివాలయ కార్యదర్శి సంజాయిషీ ఇచ్చారు. ఇదే మొదటి తప్పని సచివాలయం కార్యదర్శి చెబుతున్నా ఎంపీపీ సోమేశ్వరరావు ఒప్పుకోకుండా ఆయనపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదే సమయంలో ధర్మవరం సర్పంచ్ గాలి సన్యాసయ్య మా గ్రామంలో కూడా సర్పంచ్ ని పట్టించుకోకుండా అధికారపార్టీ నేతలు సమావేశాలు నిర్వహిస్తుండటం, కొత్త పింఛన్ల పంపిణీలో ఒక్కరికి కూడా తనతో ఇప్పించకుండా ఎస్సీ సర్పంచునని చిన్నచూపు చూశారని ధ్వజమెత్తారు. ఇంతలో ఎంపీపీ కలుగజేసుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన రాజ్యాంగం ప్రకారం గ్రామ సర్పంచ్ ఏ కులమైనా గౌరవించాల్సిందే. వెంటనే ఇలాంటి పరిస్థితి మండల పరిధిలోని పంచాయతీల్లో ఎక్కడా పునరావృతం కాకుండా సర్పంచులు, సచివాలయం కార్యదర్సులు, ఇతర మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలు తెలిపేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సోమేశ్వరరావు ఎంపీడీవో శేషుబాబుకి సూచించారు.

- పాఠశాలలకు దుమ్మాకొదుతున్న ఉపాధ్యాయులపై చర్యలకు సిఫార్సు : ఎంపీపీ, వైస్ ఎంపీపీ

ఎస్.కోట మండలంలోని దారపర్తి, మూలబొడ్డవర గిరిజన పంచాయతీల పరిధిలో గల పల్లపుదుంగాడ, గూనపాడు పాఠశాలల ఉపాధ్యాయులు ఆకస్మికంగా పాఠశాలలకు దుమ్మాకొడు తున్న తీరుపై ఎంఈఓ నరసింగరావుని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు నిలదీశారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు దుమ్మాకొడుతున్న వైనాన్ని అక్కడి గిరిజనులు నిలదీస్తుంటే ప్రజాప్రతినిధులుగా మేమేం సమాధానం చెప్పాలో మీరే చెప్పాలని ఎంఈఓను ప్రశ్నించారు. అసలు ఆ రెండు గిరిశిఖర గిరిజన పాఠశాలల్లో ఎంతమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు..చదువుతున్న విద్యార్థులు ఎంతమంది వంటి వివరాలు వెంటనే అందించాలని ఎంఈఓను ఆదేశించారు. ఇకపై దుమ్మాకొట్టే ఉపాధ్యాయులపై చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. కాగా ప్రభుత్వ పాఠశాలల్లో పెదుతున్న మధ్యాహ్న భోజనాలు, ఉన్న వసతులపై ఎంఈఓ నరసింగరావు వివరించారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ కిషోర్ మాట్లాడుతూ మండల పరిధిలోని 38 గ్రామాల్లో జల జీవన్ మిషన్ పథకంలో ఇంటింటి కుళాయిలు వేసే పనులకు గాను 22 గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. మరో 16 గ్రామాల్లో వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు తీసిన కుళాయి గోతులను ట్రయల్ రన్ పూర్తిచేసాక లీకేజీలు లేకపోతే వెంటనే సిమెంటుతో మూసివేస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ ఏఈ రవి మాట్లాడుతూ ఎస్.కోటకు సుమారు రూ.1.32కోట్ల విలువైన ట్రాన్స్ఫార్మర్స్ మంజూరయ్యాయని, అలాగే పలు గ్రామాల్లో స్తంభాలు వేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వస్తున్న వేసవిలో ఎక్కడా లోఓల్టేజి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సమావేశంలో ఎంపీడీవో శేషుబాబు, ఈఓపీఆర్డీ లక్ష్మీ మాట్లాడుతూ పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేసేందుకు నిధులు కొరత లేదని, త్వరితగతిన పనులు చేపట్టాలని సర్పంచులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

జగన్ ను మరోసారి ఆశీర్వదించాలి...

వైఎస్ఆర్ ఆసరాలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి: మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్న ఉంటేనే ప్రజలను కాపాడుతాడని, అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే అటువంటి జగనన్నకు మనమంతా అండగా ఉండాలని ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన జామిలో ఎస్కోట నియోజకవర్గం పరిదిలో ఉన్న 13 గ్రామాల డ్వాక్రా గ్రూపుల సభ్యులతో నాల్గవ విడత ఆసరా నిధులు విడదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి ఏదో ఒక రూపంలో జగనన్న సంక్షేమ పథకాలను అందజేసారన్నారు. అందుకే తన పాలనలో ఏదైనా మంచిజరిగిందని భావించి నట్లయితే తనకు మద్దతు ఇవ్వాలని కోరిన ఏకైక నాయకుడు జగన్మోహనరెడ్డి అని వివరించారు. గతంలో జన్మభూమి వంటి కిరికిరి కమిటీలతో ప్రజలు అనేక అవస్థలు పద్దారని, కానీ జగనన్న పాలనలో అన్ని సంక్షేమ పథకాలను నేరుగా అర్హులైన వారి ఇంటికే పంపించడం జరుగుతోందన్నారు. మహిళలపట్ల, వారి సంక్షేమం పట్ల మరింతదృష్టి సారించిన ఏకైక అన్నగా జగనన్న చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని శతశాతం అమలు చేసి చూపించారని అన్నారు. 2014లో చంద్రబాబు మాయ మాటలు నమ్మి మోసపోయిన మహిళలు ఈసారి అటువంటి తప్పులు చేయవద్దని, ఎన్నికలకు ముందు వస్తున్న అటువంటి పగటి వేషగాళ్ళకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 13 గ్రామాలలో ఉన్న 706 గ్రూపులలో 7,689 మంది సభ్యులు ఉన్నారని, వారికి నాలుగు విడతలలో మొత్తం రూ.19.52కోట్లు వచ్చాయన్నారు. అనంతరం వివిద పథకాల ద్వారా మహిళా సంఘాలకు మంజూరన రుణాల చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేసారు. ఈసమావేశంలో జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణ, డిసిసిబి డైరక్టర్ పాంధ్రంకి సంజీవి, కార్పోరేషన్ డైరక్టర్ చలుమూరి సత్యారావు, ఎంపిడివో ఎం.సతీష్, వెలుగు ఎపిడి సావిత్రి, ఏరియా కోఆర్డినేటర్ ఆదయ్యతోపాటు వెలుగు ఎపిఎం మధుమహేష్, జెసిఎస్ మండల చైర్మన్ సీరెడ్డి చంద్రునాయుడు, వైసీపీ యువజన అధ్యక్షుడు పిన్నింటి రవికుమార్,వైస్ ఎంపిపిలు గేదెల వెంకటరావు,ఎన్నింటి విజయలక్ష్మి, సీనియర్ నేతలు గుడివాడ రాజేశ్వరరావు, ఎంపిటిసిలు, సర్పంచ్లు పాల్గొన్నారు.

ఒత్తిళ్లకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు వేయండి

జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఈఆర్ఓసుదర్శన దొర

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఒత్తిడులు, ప్రలోభాలకు లోనుకాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన దొర ఓటర్లకు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులచే "ఓటర్ల ప్రతిజ్ఞ" చేయించారు."భారత పౌరులమయిన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని... ప్రతిజ్ఞ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివేకానంద కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు, వీఆర్వోలు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. విద్యార్థులకు రంగవల్లులు, వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించి ఈఆర్వో సుదర్శన దొర, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల డీటీ నారాయణమ్మ బహుమతులు అందజేశారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలలో వాలీబాల్ విజేతగా జామి



విశాలాంధ్ర-జామి: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్కోటలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలలో జామి మండలవాలీబాల్ టీం విజేతగా నిలిచింది. గురువారం జరిగిన పోటీలలో ఎస్కోట,ఎల్కోట మండలాల టీంలను ఓడించి జామి మండలం ప్రథమ స్థానం సాదించినట్లుగా పిడి చంద్రశేఖర్ తెలిపారు. గెలుపొందిన టీం సభ్యులను ఎంపిడివో ఎం.సతీష్ అభినందించారు.

మనమంతా ఒక్కటే గణతంత్ర దినోత్సవ స్ఫూర్తి అంతా అందుకోవాలి : డిసిఎంఎస్ చైర్ పర్సన్ భావన

విశాలాంధ్ర-విజయనగరం: జాతులు వేరైనా, భాషలు వేరైనా మనమంతా ఒక్కటేననీ, కులాలు వేరైనా, మతాలు వేరైనా మనమంతా భారతీయులమనే భావనతో మెలగాలనీ డీసీఎంఎస్ చైర్ పర్సన్ అవనాపు భావన అన్నారు. జిల్లా వాసులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తి ని అందరూ అందుకోవాలన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామి ముడుపుల పూజలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరంలో గల శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారు జామున నుండి సాయత్రం వరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు,రామానుజాచార్యులు, మురారి తదితరుల అర్చకులు ఆద్వర్యంలో పూజలను నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, ప్రదక్షిణలు చేసి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు వారంవారం పాతభక్తులతో పాటు కొత్త భక్తులు కూడా పెద్ద ఎత్తున తరలి రావడంతో అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆద్వర్యంలో వారికి అన్ని రకాల సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర -నెల్లిమర్ల: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని నెల్లిమర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం నూకరాజు అన్నారు. ఎన్నికల విభాగం ఆధ్వర్యంలో నెల్లిమర్ల పట్టణంలోని ఆదిత్య విద్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు ప్రాధాన్యతను వివరించారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచిం చారు. ఈ సందర్భంగా ఓటు ప్రాధాన్యత వివరిస్తూ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించి, నినాదాలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ డి ధర్మరాజు, ఎంఈఓ ఈపు విజయ్ కుమార్, ఎన్నికల డీటీ ఎస్ వీ వీ ఎస్ మూర్తి, పాఠశాల హెచ్ఎం వి అమృత పాల్గొన్నారు.

ఓటు హక్కుతో భవిష్యత్తు నిర్ణయించుకోవచ్చు

విశాలాంధ్ర-కొమరాడ: ఓటుకు తోనే యువత భవిష్యత్తు మార్చుకోవచ్చని గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా కొమరాడ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద ఘనంగా ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం. ఈ సందర్భంగా తాసిల్దార్ భుజంగరావు మాట్లాడుతూ మాట్లాడుతూ18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓటు వినియోగంలో ఎలాంటి ప్రలోబాలకు లోనుకాకూడదన్నారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రాలేఖనం ముగ్గులు పోటీలు లో ప్రతిభ చూపించిన విద్యార్థి విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-విజయనగరం : గణతంత్ర దినోత్సవ వేడుకలకు పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తయినాయి. శుక్రవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రగతిని వివరిస్తారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిని కనపరిచేల 13 శాఖల నుండి శకటాల ప్రదర్శన, 13 శాఖల కు చెందిన స్టాళ్లు ప్రదర్శించనున్నారు. పాఠశాల విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుంది. ఏర్పాట్లను గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో అధికారులతో కలసి పర్యవేక్షించారు.

ఉద్దవోలులో వెల్నెస్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



విశాలాంధ్ర -గరుగుబిల్లి: వైఎస్సార్సీపీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పెద్దపీట వేసిందని కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి తెలిపారు.గురువారం మండలంలోని ఉద్దవోలు గ్రామ సచివాలయంలో నిర్మించిన వెల్ నెస్ కేంద్రాన్ని ఆమె ప్రారంభం చేశారు. ఆమెకు గరుగుబిల్లి వైద్యులు కే కే వర్మ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో మండల, గ్రామనాయకులు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకోవాలి

తహశీల్దార్ కే.ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-వేపాడ: విద్యార్థులు ఓటు హక్కుకు ఉన్న విలువను ప్రాధాన్యతను తెలుసుకోవాలని మండల తహశీల్దార్ కే.ప్రసన్నకుమార్ తెలిపారు.మండల కేంద్రం వేపాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు, ఎన్ఎస్ఎస్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, భవిష్యత్తు ఓటర్లైన విద్యార్థులు ఓటు హక్కు ప్రాధాన్యతను మరింత గమనించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు మాట్లాడుతూ ప్రధాన అంశము,మూలము ఓటేనని, ప్రతి ఓటరు తమ ఓటును ఉపయోగించుకోవడం తమ బాధ్యతని ఆయన అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పీ.వో కే. పైడి బాబు, ఉపన్యాసకులు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వల్లంపూడి గ్రామంలోని పురవీధుల్లో ప్రకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపి పెన్సనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ పెన్షన్లు సమస్యలు పరిష్కారం చేయాలని మన్యం జిల్లా పెన్షన్లు సంఘం అధ్యక్షుడు గంటా జగన్నాధం, కురుపాం తాలూకా యూనిట్ అధ్యక్షుడు పాండురంగ రావు డిమాండ్ చేశారు.గురువారం రాష్ట్ర పెన్సనర్ల యూనియన్ పిలుపు మేరకు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 11వ పి ఆర్సీ లో1బి1బి2022నుంచి తగ్గించిన అడిషనల్ క్వాంటం ను తిరిగి యధావిధిగా ఇవ్వాలని,70ఏళ్ళు నిండి ను వారికి 10శాతం ,75ఏళ్ళు నిండితే 15శాతం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ డి ఆర్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 11వ పిఆర్సీ వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులు అన్ని వ్యాధులకు వర్తింపచేసి, అన్ని కార్పోరేట్ ఆసుపత్రిలలో చికిత్స పొందే అవకాశం కల్పించాలని కోరారు.అలాగే మెడికల్ రీయింబర్స్మెంట్ పోయింది రెండు లక్షల నుంచి ఐదు లక్షల కు పెంచాలని కోరుతూ నిరసన చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ఆర్డీవో ఎం లావణ్య కు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో ఎపి ఎన్జీవోసంఘం అధ్యక్షుడు ఎస్.ప్రకాశరావు యూనియన్ కార్యదర్శి టివి ఎస్ సోమయాజులు , కోశాధికారి జామి రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలకేంద్రం టిడిపి కార్యాలయం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ట్రైనింగ్ టీం ప్రవీణ్. సుఖేష్ చంద్ర. రాము. వెంకటేష్ .నారాయణరావు. నీరజ లక్ష్మి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు పార్వతీపురం రూరల్ పట్టణ క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు బిఎస్ - బిజీ -వి-వి కేఎస్ఎస్ ఫోల్ మేనేజ్మెంట్ పైన క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఇన్చార్జ్ విజయ్ చంద్ర తోపాటు మండలపార్టీ అధ్యక్షులు బోను దేవిచంద్రమౌళి పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ కౌన్సిలర్లు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండల కేంద్రంలో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో గురువారం ఎస్.కోట, జామి మండలాల్లోని క్లస్టర్స్ ఇందుకూరి శ్రీనురాజు, కాపుగంటి శ్రీనివాసు, రెడ్డి వెంకన్న, మాకిరెడ్డి శ్రీలక్ష్మి సారథ్యంలో వారి క్లస్టర్స్ పరిధిలో ఉన్న యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిక్షణకు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఓటర్ వెరిఫికేషన్, మనటీడీపీ యాప్, ఐటీడీపీ, టెలిగ్రామ్ బాట్, బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, కేఎస్ఎస్ వంటి అంశాల మీద సుమిత్ర, దినేష్, సి.హెచ్ నాయుడు ఇంటిగ్రేటెడ్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్ పరిధిలో ఉన్న అన్ని యూనిట్స్, బూత్ లలో గల ఓటర్లను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణముగా పరిశీలించి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను ఓటర్ లిస్టులో ఉండేవిధంగా చూడాలని సూచించారు. మహిళలకు ప్రాధ్యానతను ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీయే అన్నారు. అందువలన ప్రతీ బూత్ లలో మహిళలను చేర్పించాలని, అదేవిధంగా కుటుంబ సాధికార సారధులు (కేఎస్ఎస్) లను నియమించుకోవడం వలన పార్టీ నుండి ఎక్కువ మందికి గుర్తింపు లభించడంతోపాటుగా మహిళలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించవచ్చునని తెలిపారు. ఎన్నికల్లో పోల్ మేనేజ్మెంట్ కుపయోగం ఉండేలా, ప్రతీ 60 మంది ఓటర్లకు ఒకరిని కే ఎస్ ఎస్ గా నియమించుకోవాలని ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన క్లస్టర్స్, యూనిట్స్ మరియు బూత్ కన్వీనర్లకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్స్ ఇందుకూరి శ్రీనురాజు, కాపుగంటి శ్రీనివాసు, రెడ్డి వెంకన్న, మాకిరెడ్డి శ్రీలక్ష్మి, శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనేదం మల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, నియోజకవర్గ ఐటీడీపీ ఇంఛార్జ్ అనకాపల్లి చెల్లయ్య, క్లస్టర్స్ 1,2,3,10 పరిధిలో ఉన్న యూనిట్స్ మరియు బూత్ కన్వీనర్లు, మాజీ సర్పంచ్ లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-మెంటాడ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల రెవెన్యూ కార్యంలయం , వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ఏపీ మోడల్ స్కూల్ పెద మేడపల్లి లోను జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామకృష్ణ ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని ఓటనే వజ్రాయుధంతో భవిష్యత్తును తీర్చిదిద్దు నాయకులను ఎన్నుకోవాలని ఓటు యొక్క పరమార్ధాన్ని వివరించారు. ఓటు హక్కును నమోదు చేసుకుంటేనే సరిపోదని ఆ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పెదమేడపల్లి గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ ఎం జగన్ మోహన్ రావు విద్యార్థులనుల వినూతన రీతిగా జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన కలుగు రీతిలో చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రామ్మూర్తి నంబూరు నారాయణమూర్తి రిటార్డ్ ఉపాధ్యాయులు మెంటాడ మాజీ ఉప సర్పంచ్ ముప్పిడి బంగారయ్య లను ఎమ్మార్వో సిబ్బంది శాలువలతో సత్కరించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నుండి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రావు డిటి వెంకటరావు, ఏఎస్ఓ శంకర్రావు, విశ్రాంతిఉపాధ్యాయుడు గంట్రెటి అప్పలనాయుడు, రెడ్డి రాజగోపాల్, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు పై యువత సమాజాన్ని మరింత చైతన్య పరచాలి : ఆర్డీవో

విశాలాంధ్ర-కురుపాం: సమాజం లో అన్ని వర్గాల ప్రజలు ను యువత ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని పాలకొండ ఆర్డీవో ఎం లావణ్య కోరారు.గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తహశీల్దార్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవం లో ఆమె పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యత , దుర్వినియోగం వలన జరిగే అనర్ధాలు విద్యార్థులకు వివరించారు.కళాశాల అధ్యాపకులు,ఉపతహశీల్దార్ బి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యాధికారికి 'ఛలో విజయవాడ' వినతిపత్రం సమర్పించిన ఆశావర్కర్లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.శిరీషను సీఐటీయూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ నేతృత్వంలో ఆశావర్కర్లు గురువారం కలిసి "ఛలో విజయవాడ" వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు బి.విమల, రమణమ్మ, సామమ్మ, సిటు జిల్లా కార్యదర్శి రమణ తదితరులు మాట్లాడుతూ ఆశా వర్కర్లకి కనీస వేతనం చెల్లించాలి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్పుచేయాలి, ప్రభుత్వ శెలవులు, మెడికల్ లీవ్, వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ అమలు చెయ్యాలి, సంబంధం లేని పనులు చేయించరాదు, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలి, శిక్షణఇవ్వాలి. రికార్డ్స్ ప్రభుత్వమే ఇవ్వాలి, రికార్డ్స్ లేదా ఆన్లైన్ ఒక పని ఒకసారి మాత్రమే చేయించాలి, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. (ఏ కారణంతో మరణించిన) మట్టి ఖర్చులు ఇవ్వాలి. రిటైర్మెంటబెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలి. 62 సం.ల రిటైర్మెంట్ జీఓని వర్తింపచెయ్యాలి. రిటైర్మెంట్ అయిన వారు, మరణించిన కుటుంబాలలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలి. కోవిడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలి, రూరల్ లో 1000-1200, పట్టణాలు 2000-2500 జనాభాకు ఒకరు చొప్పున నియమించాలి. ఏఎన్ఎం ట్రైనింగ్ ఇవ్వాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. నియామకాలుప్రభుత్వమే చేపట్టాలి. రాజకీయ జోక్యం తొలగించాలి. ఆశాలకు ఎఎన్ఎం ట్రైనింగ్ ఇవ్వాలి. ఎఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పొందిన ఆశా వర్కుక్కు ఎఎన్ఎం, హెల్త్ సెక్రటరీల, స్టాఫెనర్స్ నియామకాలలో ఆశాలకు వెయిటేజీని ఇవ్వాలన్న తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని ఎంఇఓలు యు సూర్యనారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్ వెల్లడించారు. నెల్లిమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పి.ఎ.ఎల్) ల్యాబ్ ను బుధవారం సందర్శించారు. వారు పిల్లలతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 500 పాఠశాలలకు మాత్రమే ఈ ల్యాబ్ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఈ ల్యాబ్ ను వినియోగించుకుని పిల్లలందరూ గణితంలో తమకు అర్థం కాని విషయాలన్నీ నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఆనందమూర్తి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటిబడిన మండలాభివృద్ధి

విశాలాంధ్ర-సీతంపేట: సిపిఎం పార్టీ మండల సమావేశం ఎం. లక్ష్మణ్ రావు అధ్యక్షులు గా జరిగింది. ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. తిరుపతి రావు, ఏ. భాస్కర్ రావు మాట్లాడుతు మండల అభివృద్ధి అధికారి సరియైన పర్యవేక్షణ లేని కారణంగా మండలం లో అభివృద్ధి లేకుండా పోయింది అని అన్నారు. మండలం లో సచివాలయం లు, రైతు భరోసా కేంద్రాలు సగం కూడా నిర్మాణం జరగలేదు. నిర్మాణం పూర్తి అయి కూడా చాలా కాలంగా ప్రారంభించని వి కొన్ని వున్నా యి అని తెలిపారు. జనరల్ బాడీ మీటింగ్ లో సభ్యులు లేవనెత్తిన సమస్య లు కూడా పట్టించు కోవడం లేదని విమర్శలు చేసారు. ఇప్పటి కైనా ఎంపీడీఓ గారు మండలం అభివృద్ధి కి, పెండింగ్ లో వున్న జలజీవన్ పనులు, రోడ్డు పనులపై దృష్టి సారించాల ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలోఏ. భాస్కరావు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు పర్యవేక్షణలో ఆడుదాం.. ఆంధ్ర క్రీడలు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం లో నిర్వహిస్తున్న ఆడుదాం.. ఆంధ్ర నియోజకవర్గ స్థాయి ఆటలు పోటీ లు గురువారం పోలీసులు పర్యవేక్షణలో నిర్వహించాల్సి వచ్చింది.బుధవారం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి , వైసీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు క్రీడల్ని ప్రారంభించారు.గురువారం ఉదయం మహిళలు కబడ్డీ గరుగుబిల్లి.. కొమరాడ మధ్య పోటీ నిర్వహించగా గొడవలు కారణంగా అర్ధాంతరంగా నిలిచిపోయింది, మధ్యాహ్నం కురుపాం మండలం మొండెం ఖల్ కొమరాడ మండలం గుమడ మధ్య పోటీ నిర్వహించగా మళ్ళీ గొడవలు కు దారి తీయటం తో కొందరు పోలీసులు కు ఫిర్యాదు చేశారు.ఎల్విన్ పేట సిఐ సత్యనారాయణ, కురుపాం ఎస్ ఐ షణ్ముఖ రావు క్రీడా ప్రాంగణంలో ఇరు జట్ల అభ్యంతరాలు తెలుసుకుని ఆడుదాం ఆంధ్ర లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ను మాత్రమే అనుమతించి అర్ధాంతరంగా నిలిచిపోయిన ఆట పోలీసులు పర్యవేక్షణలో కొనసాగించారు.మొండెంఖల్ టీం విజేత కాగా గుమడ ద్వితీయ స్థానంలో నిలిచింది.రిజిస్ట్రేషన్ లేని వారికి ఆడేందుకు అనుమతించడమే గొడవలు కు ప్రధాన కారణం అని క్రీడాకారులు తెలిపారు.హాజరైన క్రీడాకారులు కు మధ్యాహ్నం భోజనాలు సరిగా అందలేదని పలువురు ఆరోపించారు. రేపటి నుంచి ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ను గుర్తించి టీం లో ఉండేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

కెఏటి పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం.....

విశాలాంధ్ర-బెలగాం: నేటి పోటీ ప్రపంచంలో గణితం విజ్ఞానశాస్త్రం ప్రాముఖ్యత ఆవశ్యకతకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే శ్రీచైతన్య విద్యా సంస్థ తన విజయ పరంపరను కొనసాగించింది. ఇటీవల జరిగిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) లో పార్వతీపురం శ్రీచైతన్య విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను మరొకసారి నిరూపించుకొని సంస్థ యొక్క కీర్తిని పెంచుతూ 48 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్, ఆరు మంది కి క్యాష్ ప్రైజ్, 30 మంది కి గోల్డుమెడల్స్, మ్యాట్ (మ్యాథ్స్ అసెస్మెంట్ టెస్ట్) లో ఇరువురికి 2,000 రూపాయలు, ప్యాట్ (ఫిజిక్స్ అసెస్మెంట్ టెస్ట్) లో ఇరువురికి 2000 రూపాయలు, చాట్ (కెమిస్ట్రీ అసెస్మెంట్ టెస్ట్) లో ఇరువురికి 2000 రూపాయలుచొప్పున నగదు బహుమతి లభించడం చాలా గర్వంగా ఉందని ఎజీఎం సురేష్ తెలిపారు. అలాగే పాఠశాల ప్రాంతీయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది శ్రీచైతన్య విద్యార్థుల ఘనతగా కొనియాడారు. ప్రిన్సిపాల్ బి. జగదీష్ మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డీన్ పి. సుదర్శన్, సి బ్యాచ్ ఇంచార్జ్ రవికుమార్, ఎఒ రామకృష్ణ, టెస్ట్ ఇంచార్జ్ మహేష్, ఐ.ఎన్.టి.ఎస్ఒ ఇంచార్జ్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జ్ సంధ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలత, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

తెలగ కులస్తులను బీసీలో చేర్చాలి

ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన తెలగ కులస్తులు



విశాలాంధ్ర-మెంటాడ : జిల్లాలోని మండలాల్లోనూ ఉన్న తేడాగా కులస్తులను బిసి జాబితాలో చేర్చాలని ఉత్తరాంధ్ర తెలగ కులస్తుల ప్రతినిధి పల్లంట్ల వెంకట్రావు ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ రామకృష్ణకు వారి మనోభావాలను వినతిపత్రం ద్వారా అందజేశారు తెలగ కులస్తులు మండలంలో 2000 మంది వరకు ఉన్నారని వీరి ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయని సన్న కారు రైతు కూలీలుగా భావన నిర్మాణ కూలీలుగాను కూలి పనులు చేసుకుంటూ బ్రతుకులు వెళ్లదీస్తున్నామని తమ జీవితంలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఉన్నామని రే క్కడితే గాని డొక్కానిందని తెలగ కులస్తులు దారిద్య రేఖకు 80% దిగువన ఉన్నామని గ్రామాల్లో పనులు దొరక్క ఉపాధి కోసం పోవలసిన పరిస్థితి వస్తుందని మా యొక్క జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయని 1962 వరకు రిజర్వేషన్లు ఉండేవని క్రమక్రమంగా రిజర్వేషన్లు తొలగింపు ప్రక్రియ జరుగు వస్తుందని తమ పిల్లల దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి తమ గోడు విన్నవిస్తున్నామని తమగోడు విని తెలగ కులస్తులను బీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని మండల కులస్తుల సంఘం నాయకులు అంగుడు రాంబాబు ఏ రమణ ఏ సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు మీయొక్క గోడును జిల్లా అధికారులకు తెలియజేస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు.

మున్సిపల్ షాపులు బహిరంగ వేలం

.విశాలాంధ్ర పార్వతీపురం టౌన్:- ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షను 277(4) క్రిందను, మరియు సెక్షను 326(సి) ననుసరించి గవర్నమెంట్ వారిచే జారీ చేయబడు రూల్సును అనుసరించి ఇప్పటి వరకు జరిగిన మార్పులను ఇకముందు జరగబోవు మార్పులను మరియు తే.30.07.1968దీ గల గవర్నమెంట్ ఆర్డరు నెం.686, ఎం.ఎ లో వుదహరించిన రూలు 1 మేరకును మరియు తే.31.03.2023.దీ గల నెం.314 గల కౌన్సిల్ తీర్మానంలో ఆమోదించబడి నిర్ణయించబడిన వేలం షరతులు మేరకు ప్రకటించబడిన వేలం నోటిఫికేషన్ గెజిట్ నెం.151/2023/ఎ1, తే.19.08.2023దీ గలది పార్వతీపురం పురపాలక సంఘం స్వాధీనంలో యున్న 22, 32, 35, 44 మరియు 46 షాపు రూములు ఈ దిగువ తెలుపబడిన విధముగా గుత్తకిచ్చుట గురించి కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరియొక అధికారిచే తే.09.02.2024దీ ఉదయం గం,, 11.00ని,, లకు ఈ కార్యాలయపు ఆవరణయందు బహిరంగ వేలం నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు.ఆయా తేదీలలో బహిరంగ వేలం పాటలు పూర్తికాక మిగిలియున్న గుత్తలు కూడా తరువాత దినములలో వేలం పాటలు నిర్వహించబడును. సదరు బహిరంగ వేలం కౌన్సిల్ వారి ఆమోదం నకు లోబడి ఖరారు చేయబడునన్నారు. వేలం వేయబడుషాపు 22, వేలం సమయంన చెల్లించవలసిన ధరావత్తు 16992, కార్యాలయమునకు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ 3,00,000, నిర్ణయించిన గుడ్ విల్ మొత్తం2,00,000, నిర్ణయించిన నెలసరి అద్దె మొత్తము 5664 రిజర్వేషన్ ఎస్సి (మహిళ), వేలం వేయబడుషాపు 32, వేలం సమయంన చెల్లించవలసిన ధరావత్తు 12651, కార్యాలయమునకు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ 3,00,000, నిర్ణయించిన గుడ్ విల్ మొత్తం 1,500,000, నిర్ణయించిన నెలసరి అద్దె మొత్తము 4217 రిజర్వేషన్ ఒసి, వేలం వేయబడుషాపు 35, వేలం సమయంన చెల్లించవలసిన ధరావత్తు 12651, కార్యాలయమునకు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ 3,00,000, నిర్ణయించిన గుడ్ విల్ మొత్తం 1,500,000, నిర్ణయించిన నెలసరి అద్దె మొత్తము 4217 రిజర్వేషన్ బి.సి(బి), వేలం వేయబడుషాపు 44, వేలం సమయంన చెల్లించవలసిన ధరావత్తు 12651, కార్యాలయమునకు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ 3,00,000, నిర్ణయించిన గుడ్ విల్ మొత్తం 1,500,000, నిర్ణయించిన నెలసరి అద్దె మొత్తము 4217

రిజర్వేషన్ బిసి (సి) జనరల్, వేలం వేయబడుషాపు 46, వేలం సమయంన చెల్లించవలసిన ధరావత్తు 12651, కార్యాలయమునకు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ 3,00,000, నిర్ణయించిన గుడ్ విల్ మొత్తం 1,50,000, నిర్ణయించిన నెలసరి అద్దె మొత్తము 4217 రిజర్వేషన్ ఒసి,కేటాయించడం జరిగిందన్నారు.

యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు

క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం, మూలబొడ్డవర దగ్గర గల డా.వరలక్ష్మి పాఠశాల ఆవరణలో కబడ్డీ, వాలీబాల్ & ఖో-ఖో, అనంతరం ఎస్.కోట మండల కేంద్రం ఆఫీసర్స్ క్లబ్ లో బాడ్మింటన్ క్రీడల విభాగంలో "ఆడుదాం ఆంధ్ర" ఎస్.కోట నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలను ఎమ్మెల్సీ సతీమణి, ఎస్.కోట వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజుతో కలిసి ఎమ్మెల్సీ రఘురాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భముగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ "ఆడుదాం ఆంధ్ర" క్రీడా పోటీలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలోనే గాకుండా దేశంలోనే ఒక నూతన క్రీడాచరిత్ర సృష్టించిందని అన్నారు. యువతలో, క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషిచేస్తున్నా రన్నారు. గెలవడానికి చిత్తశుద్ధిగా కష్టపడి ప్రాక్టీస్ చేసి పోటీ పడితే గెలుపు పక్కాగా లభిస్తుందని, గెలిచినప్పుడు చరిత్రలో నిలిచి పోతామని తెలిపారు.

సచివాలయాలు, మండలాల పరిధిలో పోటీలు ముగిసి నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభం అయ్యాయని, ఈ పోటీల అనంతరం జిల్లా, రాష్ట్రస్థాయిలో మ్యాచ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు మన నియోజకవర్గంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయన్నారు. ఎస్.కోట, వేపాడ, కొత్తవలస, ఎల్.కోట, జామి మండలాల నుండి, నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించిన యువతీ, యువకుల కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో %ఒ% షటిల్ బాడ్మింటన్ జట్లకు చెందిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం, మ్యాచ్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సంది సోమేశ్వరరావు, గోపాలపల్లి వార్డు మెంబర్ రంధి వెంకట గణేష్, నాయకులు శంకర్, బాడ్మింటన్ చీఫ్ కోచ్ డా.పొట్నూరు శ్రీరాములు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర- రామభద్ర పురం: ఆటో డ్రైవర్లు మద్యం సేవించి నిర్లక్ష్యం గా ఆటోలు నడిపితే ఆటోలు పై కేసులు నమోదు చేసి సీజ్ చేయవలసి వస్తుందని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ అన్నారు. గురువారము ఆటో డ్రైవర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రమాదాలపైఅవగాహన కల్పించారు కల్పించారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడారు. ఆటోలు నడిపేటప్పుడు నెమ్మదిగా, పాసింజర్లను పరిమిత సంఖ్యలో ఎక్కించుకొని రోడ్డు నియమాలు పాటించి ఆటోలు నడపాలని కోరారు. ముఖ్యంగా డ్రైవర్ల అందరూ అప్రమత్తంగా ఉండి ఆటోలను నడపాలని అన్నారు. అలాగే ఆటోకు సంబంధించిన పత్రాలన్నీ సరిగా ఉండాలని అన్నారు. పత్రాలు సక్రంగా లేకుంటే కేసులు నమోదు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు

విశాలాంధ్ర -బొబ్బిలి: పురపాలక సంఘంలో మెప్మా అధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు పాల్గొని ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ యువతీ యువకులు మంచి రాజకీయ నాయకులు ఎన్నుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ పాలవలస ఉమాశంకర్, ఇంటి గోవిందరావు, సవలపురపు రామకృష్ణ , సీర శ్రీలక్ష్మి , మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వర ప్రసాద్, టి పి ఆర్ ఓ జగన్ మోహన్ రావు,మేప్మా సి ఎం ఎం రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో...

వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు మాట్లాడుతూ ఓటు యొక్క గొప్పతనాన్ని వివరించి ఓటు యొక్క బాధ్యతను,తెలియజేశారు.ముందుగా ఓటు యొక్క బాధ్యతను తెలియజేసే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మెంటాడ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల రెవెన్యూ కార్యంలయం, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ఏపీ మోడల్ స్కూల్ పెద మేడపల్లి లోను జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామకృష్ణ ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. పెదమేడపల్లి గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ ఎం జగన్ మోహన్ రావు విద్యార్థులనుల వినూతన రీతిగా జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన కలుగు రీతిలో చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో బొడ్డు రామ్మూర్తి నంబూరు నారాయణమూర్తి రిటార్డ్ ఉపాధ్యాయులు మెంటాడ మాజీ ఉప సర్పంచ్ ముప్పిడి బంగారయ్య లను ఎమ్మార్వో సిబ్బంది శాలువలతో సత్కరించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం నుండి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకటరావు, ఏఎస్ఓ శంకర్రావు, విశ్రాంతిఉపాధ్యాయుడు గంట్రెటి అప్పలనాయుడు, రెడ్డి రాజగోపాల్, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ: ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎంవీజీఆర్ కళాశాలలో జాతీయ వోటర్ దినోత్సవం జరుప బడింది. ఈ సందర్భం గా కళాశాల డైరెక్టర్ కళాశాల పి సీతారామరాజు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటును హక్కుగానే కాకుండా బాధ్యతగా భావించి తప్పని సరిగా సద్వి్ని యోగపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ వాటర్ సంబంధిత అంశాలపై వక్తృత్వ పోటీలు మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి వీధి నాటకాలు వంటి కళాశాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించింది ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ తో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ ఎం షణ్ముఖరావు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డీన్ మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ఓటర్లు ప్రలోభాలకు లోనవుతున్నారా?

బొబ్బిలి : ఓటర్ల దినోత్సవ సందర్భంగా గురువారం తమ కార్యాలయం వద్ద విజయనగరం జిల్లా లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు ఆకుల దామోదరరావు మరియు స్థానిక న్యాయవాది, సోషల్ ఆక్టివిస్ట్ తుమరాడ గంగాధర్ ఓటర్ బి అవేర్ - సేవ్ డెమోక్రసీ అంటూ ప్లేకార్డ్ ను ప్రదర్శిస్తూ చట్టసభల్లో పోటీ చేసే రాజకీయ నాయకులకు కనీస విద్యార్హత అవసరం లేదా అంటూ అలానే వార్డు నుంచి పార్లమెంటు స్థాయి వరకూ వంశపారంపర్య రాజకీయాలు, నాయకత్వాలు కొనసాగుతున్నాయి తప్ప నిజమైన ప్రజాసౌమ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజమైన నాయకులను ఎన్నుకునే క్రమంలో ఓటు అనే బలమైన ఆయుధాన్ని వినియోగించి ప్రజాసౌమ్య పరిరక్షణ కు ప్రతీ ఓటరు పాటుపడాలని, చట్ట సభలకు పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హతలు నేర రహిత చరిత్ర కూడా ఉండేలా ఎలక్షన్ కమిషన్ తన నిబంధనలు రూపొందించి సరైన నిర్వహణ పర్యవేక్షణ చేయాలనీ న్యాయవాది గంగాధర్ అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ రిక్రిషియేషన్ క్లబ్ శెక్రటరీ సిరిపురపు ప్రసాద్ పాల్గొన్నారు.

భోగాపురం :ఓటుకి ఇంకేటి సాటి లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను" అనే నినాదాన్ని ఎన్నికల సంఘం ప్రకటించిందని తహసీల్దార్ బంగార్రాజు తెలిపారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంను గురువారం నిర్వహించారు. ఓటర్లను చైతన్య పరచడానికి విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగాపురం మండలంలో నూతనంగా 18 నుండి 19 సంవత్సరాలు నిండిన 904 మంది ఓటు హక్కును పొందారని అన్నారు. 100 సంవత్సరాలు దాటినా ఒక్క ఓటరు మండలంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. జనవరి 22న తయారైన ఓటర్ల జాబితా ప్రకారం మండలం మొత్తం 46298 ఓటర్లు ఉన్నారని అందులో 22800 మంది పురుషులు, 23485 మంది స్త్రీలు అని తెలిపారు. ఈ సందర్భంగా యువతీ యువకులతో మండల విద్యాధికారి రమణమూర్తి యువతచే ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బంగారయ్య, ఉప తాహసిల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాధికారులు రమణమూర్తి, చంద్రమౌళి గ్రామ రెవెన్యూ అధికారులు వివిధ కళాశాలల నుండి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు.

మా న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ విశ్రాంతి ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రిటైర్డ్ ఉద్యోగ నేతలు శంకరరావు, బైరాగిరాజు, ఎన్.అప్పారావు, మోపాడ చిట్టిబాబు, నానిగిరి రమణాజీ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన పిఆర్సి ఏరియల్ వెంటనే చెల్లించాలని పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రౌతు శంకరరావు కోరారు. అదేవిధంగా 70 సంవత్సరాలు నిండిన వారికి 10 శాతం 75సంవత్సరాలు వారికి 15% పునరుద్ధరించాలని పెండింగ్లో ఉన్న డిఆర్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని 11వ పిఆర్సి ఏరియాస్ ని వెంటనే చెల్లించాలని హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన హాస్పిటల్ లో వైద్యం అందించాలని కోరారు కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బైరాగిరాజు, ప్రధాన కార్యదర్శి కోశాధికారి సూర్యనారాయణ సభ్యులు నాని, వల్లయ్య, వెంకటరమణ, రామకృష్ణ, అప్పారావు తదితరులు ఉన్నారు.

బాడంగి ప్రభుత్వ జూనియర్ కాలేజి లో ప్రతిజ్ఞ



విశాలాంధ్ర-తెర్లాం: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బాడంగి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో గురువారం ప్రిన్సిపాల్ వి శంకర్రావు ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకూడదని ప్రిన్సిపాల్ వి శంకర్రావు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పిఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎస్ కోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ/లక్కవరపుకోట : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శృంగవరపుకోట ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. లక్కవరపుకోటలో పార్టీ కార్యాలయంలో గురువారం వేపాడ, లక్కవరపుకోట మండలాల క్లస్టర్స్ ఇంఛార్జ్ లు కొట్యాడ రమణ మూర్తి, కరెడ్ల ఈశ్వరరావు,కొల్లి వేంకట రమణ మూర్తి సారథ్యంలో క్లస్టర్స్ పరిధిలో ఉన్న యూనిట్స్ బూత్ కన్వీనర్లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఓటర్ వెరిఫికేషన్, మనటీడీపీ యాప్, ఐటీడీపీ, టెలిగ్రామ్ బాట్, బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ, క్లస్టర్ ఇన్చార్జిల వంటి అంశాల మీద కోట నరేష్, మన్యపురి శ్రీనివాసరావు, అప్పలరాజు ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లస్టర్స్ పరిధిలో ఉన్న అన్ని యూనిట్స్,బూత్ లలో గల ఓటర్లను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణముగా పరిశీలించి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను ఓటర్ లిస్టులో ఉండేవిధంగా చూడాలన్నారు.మహిళలకు ప్రాధ్యానతను ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీయే. అందువలన ప్రతీ బూత్ లలో మహిళలను చేర్పించాలని, అదేవిధంగా కుటుంబ సాధికార సారధులను,నియమించుకోవడం వలన పార్టీకి గుర్తింపు లభించడంతోపాటుగా మహిళలలో నాయకత్వ లక్షణాలు,పెంపొందించవచ్చున్నారు.పార్టీ యొక్క ప్రతి సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బూత్ పరిధిలో వాలంటీర్ కి దీటుగా క్లస్టర్ ఇన్చార్జిలు ఉంటూ వారికి ఓటర్ లిస్టుపైన క్షేత్ర స్థాయిలో అవగాహన కలుగుతుందన్నారు.ఎన్నికల్లో పోల్ మేనేజ్మెంట్ కుపయోగ పడేలా ప్రతీ 60 మంది ఓటర్లకు ఒక క్లస్టర్ నియమించుకోవాలని ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమానికి హాజరైన క్లస్టర్స్,యూనిట్స్ బూత్ కన్వీనర్లకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయడు,నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా వీడి 300 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - సాలూరు రూరల్: మండలంలో నెలిపర్తి పంచాయతీ కేంద్రం లో బాబు ష్యూరిటీ భవిష్యత్ కి గ్యారంటీ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్,పొలిట్బ్యూరో సభ్యురాలు గుమ్మిడి.సంధ్యారాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా నెలిపర్తి పంచాయతీ తెదేపా నాయకులు ఎక్కుదు గణపతి,గాంధీల నాయకత్వంలో 300 కుటుంబాలు వైకాపా ను వీడి తెదేపా లో చేరాయి.వీరందరకీ పార్టీ పొలిటిబ్యూరో సభ్యురాలు గుమ్మిడి. సంధ్యారాణి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలు నచ్చక పోవడం తో 300 కుటుంబాలు వైసీపీ ని వీడి తెదేపా లో చేరాయన్నారు.రాష్ట్రంలో సుభిక్షపాలన చంద్రబాబు తోనే సాధ్యపడుతుందన్నారు. తెదేపా అధికారం లోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందన్నారు.రాబోయే ఎన్నికలలో ప్రతీ కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీని అధికారం లోనికి తేవడానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.నూతనంగా పార్టీ లో చేరిన వారికి తెదేపా లో సముచిత స్థానం కల్పిస్తానన్నారు.ఈ కార్యక్రమం లో మక్కువ మండల పార్టీ అధ్యక్షుడు గుళ్ల.వేణుగోపాల్,సీనియర్ నాయకుకు బూన.తవుడు,అక్కాన తిరుపతి,అప్పికొండ యుగంధర్, అల్లు. అప్పయ్యమ్మ,బందావు.సతీష్, జనసేన నాయకులు శివ,జి.తిరుపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

31లోగా ఎన్ఎంఎంలో వివరాలు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం: ఫిబ్రవరి 2023 లో జరిగిన నేషనల్ మీన్స్- కం- మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలోఎంపిక అయిన విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ నందు తమ వివరములు నమోదు చేసుకొనుటకు చివరి తేదీ 31-01-2024. తదుపరి ఎటువంటి పొడిగింపు ఉండదు అని విద్యా మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారు తెలియజేసారని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ కుమార్ తెలిపారు.విద్యార్థి వివరములు అనగా విద్యార్థి పేరు, పుట్టిన తేదీ మరియు విద్యార్థి తండ్రి పేరు ఒక్క అక్షరం కూడా తేడా లేకుండామెరిట్ కార్డ్ పైన ముద్రించిన విధంగానే ఆధార్ పైన ఉండవలెను. విద్యార్థి వివరములు ఆధార్ వివరములతో ఫర్ యువర్ సబ్మి టెడ్ ఇన్ఫర్మేషన్ దేర్ ఇస్ నో స్కీమ్ అవైలబుల్ అనే ఎర్రర్ మెసేజ్ వస్తుంది లేదా పి ఎం యశస్వి స్కీమ్ చూపిస్తుంది. విద్యార్థులు ఈ విషయమును గమనించి వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయమును సంప్రదించి ఆధార్ మిస్ మ్యాచ్ వివరములను 27-01-2024 లోపు సమర్పించవలెను విద్యార్థి సబ్మిట్ చేసిన అప్లికేషన్ ను సంబంధిత స్కూల్ నోడల్ ఆఫీసర్ లెవెల్ లో తే15-02-2024దీ లోపు కుణ్ణంగా పరిశీలించి, స్కూల్ నోడల్ ఆఫీసర్ లాగిన్ ద్వారా ధృవీకరించవలెను లాగిన్ ద్వారా వివరములు ధృవీకరించే సమయం లో విద్యార్థి వివరములు ఏమయినా తప్పులు ఉన్నట్టు గ్రహిస్తే డిఫెక్ట్ చేసి మరలా విద్యార్థి లాగిన్ నుండి వివరములను సరిచేసి మరలా ఐ ఎన్ ఓ 'లాగిన్ ద్వారా ధృవీకరించవలెను. అదేవిధంగా నవంబరు 2019, ఫిబ్రవరి 2021 మరియు మార్చి 2022 సంవత్సరములలో ఎంపిక కాబడి ప్రభుత్వ మరియు అయిడెడ్ పాఠశాలల్లో / కళాశాలల్లో చదువుచున్న విద్యార్థులు ఈ సంవత్సరం తప్పకుండా రెన్యువల్ చేసుకొనవలెను. గత సంవత్సరాలలో బ్యాంక్ పాస్ బుక్ ద్వారా నమోదు చేసుకున్న రెన్యువల్ విద్యార్థులకు ఆధార్ వివరములను నమోదు చేసే సమయంలో ఆధార్ మిస్ మ్యాచ్ ఉన్నట్లుఅయితే వెంటన జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయమును సంప్రదించి ఆధార్ మిస్ మ్యాచ్ వివరములను 27-01-2024 లోపు సమర్పించవలెను. లేనియెడల స్కాలర్షిప్ మంజూరు కాబడదు. విద్యా మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారు నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయని విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు కాబడదు. దానికి విద్యార్థితల్లితండ్రులు మరియు సంబంధిత పాఠశాలవారే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

జిల్లా అధికారులు 30మందితో పాటు 343 మందికి గణతంత్ర దినోత్సవ పురస్కారాలు ప్రకటించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: నేడు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలోని 30మంది జిల్లాఅధికారులకు, జిల్లాలోని వివిధశాఖలకు చెందిన 343 మంది జిల్లా, మండల, సచివాలయం, గ్రామస్థాయి అధికారులకు గణతంత్ర దినోత్సవ పురస్కారాలకు ఎంపికచేస్తూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారంనాడు జరగనున్న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో వీరంతా పాల్గొని పురస్కారాలను తీసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా పురస్కారాలు పొందినవారిలో పార్వతీపురం ఆర్డీవో కే హేమలత, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్,జిల్లా అటవీశాఖ అధికారి జి ఏ పి ప్రసూన ,జిల్లా వ్యవసాయ శాఖాధికారి కే రాబర్ట్ పాల్ , డిఆర్ డిఏ పిడి పి. కిరణ్ కుమార్ , సివిల్ సప్లైజిల్లా మేనేజర్ ఎం.దేవుళ్ళనాయక్,జిల్లా సివిల్ సప్లై అధికారి కె శివ ప్రసాద్, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనుబాబు, ఐటిడిఏ డిపిఎం వై సత్యం నాయుడు, జిల్లా మత్స్య అధికారి వి. తిరుపతయ్య, డ్వామా పిడి కే. రామచంద్రరావు ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగన్నాథరావు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ జగన్మోహన్ రావు ,జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వాగ్దేవి ,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి గయాజుద్దీన్, డి ఎల్ డి ఓ గోపాలకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరాపర విభాగం అధికారి ఓ ప్రభాకర్ రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సత్యనారాయణ ,జిల్లా రవాణా అధికారి సి మల్లికార్జునరెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి టివి సుధాకరరావు, జిల్లా క్రీడా అధికారి ఎస్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఈ వేణుగోపాలరావు, జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ అధికారి మధుబాబు, లీడ్ బ్యాంకు అధికారి జేఎల్ఎం మూర్తి తదితర జిల్లా అధికారులు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా నేడు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంఅంతా సిద్ధ మైంది. వివిధ శాఖల అధికారులు సమ న్వయంతో శకటాలు ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్

పరేడ్ తదితర అంశాలపై గత వారంరోజులనుండి మమ్మరంగా ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ నేడు పతాక ఆవిష్కరణ చేయడంతోపాటు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించనున్నారు.జిల్లా ప్రగతిని ఆయన వివరించనున్నారు.జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపిక చేసిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. ...